కని పెంచిన మా అమ్మకే అమ్మయ్యనుగా, నడిపించిన మా నాన్నకి నాన్నయ్యనుగా

ఒకరిది కన్ను ఒకరిది చూపు ఇరువురి కలయిక కంటి చూపు

ఒకరిది మాట ఒకరిది భావం ఇరువురి కదలిక కదిపిన కథ

ఇది ప్రేమ ప్రేమా తిరిగొచ్చే తీయగా ఇది ప్రేమ ప్రేమా ఎదురొచ్చే హాయిగా

ఇది మనసుని తడిమిన తడిపిన క్షణము కదా... ఆ ఆ ఆ ఆ ....ఆ హా ఆ ఆ..

అ ఆ ఇ ఈ నేర్పిన అమ్మకు గురువును అవుతున్న హ ఆ ఆ

అడుగులు నడకలు నేర్పిన నాన్నకు మార్గం అవుతున్నా

పిల్లలు వీళ్ళే అవుతుండగా ఆ అల్లరి నేనే చూస్తుండగా

కన్నోల్లతో నేను చిన్నోడిలా కలకలిసిన ఎగసిన బిగిసిన కథ

ఇది ప్రేమ ప్రేమా ఎదురొచ్చే హాయిగా...

ఇది మనసుని తడిమిన తడిపిన క్షణము కదా... ఆ ఆ ఆ ఆ .... ఆ ఆ ఆ ఆ

కమ్మని బువ్వని కలిపిన చేతిని దేవత అంటున్న

కన్నుల నీటిని తుడిచిన వేలికి కోవెల కడుతున్న

జోలలు నాకే పాడరుగా ఆ జాలిని మరచి పోలేనుగా

మీరుపినా ఆ ఊయల నా హృదయపులయలలో పదిలము కదా

ఇది ప్రేమ ప్రేమా ఎదురొచ్చే హాయిగా ఇది మనసుని తడిమిన తడిపిన క్షణము కదా... ఆ ఆ ఆ ఆ ....ఆ

www.telugulyrics.org